మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

రైతుల ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

● వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మిల్లు నిర్వాహకులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డితో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు

వెల్దండ, నవంబరు 16 ప్రభాతవార్త: రైతుల ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పేర్కొన్నారు. శ్రీశైల దైవదర్శనం చేసుకుని తిరుగు ప్రయాణంలో శనివారం హైదరాబాదుకు వెళ్తుండగా మార్గమధ్యలో వెల్దండ మండల కేంద్రం లోని హైదరాబాద్-శ్రీశైలం జాతీయ రహదారిపై గల శ్రీవెంకటేశ్వర రైస్‌మిల్ వద్ద కొద్దిసేపు ఆగి రైస్‌మిల్లులో ఆరబెట్టి ఉన్న వడ్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. మిల్లు నిర్వాహకులు యెన్నం శ్రీనివాసరెడ్డి, రైతుల తో కలిసి మంత్రి మాట్లాడుతూ గతంలో కన్నా వ్యవసాయం లాభసాటిగా మారింది రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోకూడదని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ప్రభుత్వం సన్న వడ్లకు రూ.500 ల బోనస్ అందిస్తుందని, రైతులు కూడా నాణ్యత ప్రమాణాల ప్రకారం వడ్లకు తేమశాతం ఉండే టట్లు చూసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇలాంటి సమస్యలు ఎదురైన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. రైతులు ఏ పంటలను సాగు చేస్తున్నారని రైతులనుఅడిగి తెలుసుకున్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చి మోసం చేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి వారికి అండగా నిలిచారన్నారు. రైతన్న అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు కార్యక్రమంలో ఖలీమ్, లక్ష్మయ్య, రామకృష్ణ, ఆనంద్‌కుమార్ తోపాటు తదితరులు ఉన్నారు.

రైతులు అధైర్య పడాల్సిన అవసరం లేదు

● సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుంది

● రైతుల ఖాతాల్లోనే నేరుగా 48 గంటల్లో డబ్బులు జమ..

● నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

ఎస్పీతో కలిసి వరి ధాన్యాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా వరిధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరుగుతుందని, రైతు లకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ.500 బోనస్ వస్తుందని, రైతులు ఎవరు కూడా ఈ విషయంలో అధైర్య పడాల్సిన అవసరం లేదని, కొనుగోలు చేసిన 48 గంటల్లోపే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు స్పష్టం చేశారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్‌తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ శనివారం బిజినపల్లి మండల పరిధిలోని మంగనూరు లట్టుపల్లి గ్రామా ల్లో ఐకెపి ద్వారా ఏర్పాటు చేసిన ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు. అక్కడ విధుల్లో ఉన్న అధికారులను కొనుగోలు ప్రక్రియను గురించి అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వారి ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి తేమశాతంవివరాలను అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు. అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు. రైతులకు ఏమన్నా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని,వెంటనే వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ రైతులకు హామీఇచ్చారు. రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి రైతులు ఎవరు కూడా మోసపోవద్దని సూచించారు. రైతులు తమకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు వెంటనే సమాచారం అందించాలనికలెక్టర్ కోరారు. మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు జరిపిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరేలా చర్యలు చేపట్టాలని,ముందస్తుగానే గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచిం చారు.వాతావరణం లో మార్పులు సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులకు వాళ్ళు సూచనలు సలహాలుఅందిస్తామని, అందుకు అనుగుణంగా రైతులు జాగ్రత్తగా తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు రైతులకు వివరించారు. కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఐకేపీ ఏపీఎం రజిత, సిసి కళావతి, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

పోలీసుల విచారణకు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే

జైపాల్‌యాదవ్, మాజీ ఎమ్మెల్యే

కల్వకుర్తి, నవంబరు 16, ప్రభాతవార్త: ఫోన్ ట్యాపింగ్ కేసులో కల్వకుర్తి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌ను పోలీసులు విచారించారు.ఈ కేసులో జూబ్లీహిల్స్ ఏసీపీ ఎదుట జైపాల్ యాదవ్ శనివారం ఉదయం విచారణకు హాజరయ్యారు. జైపాల్‌యాదవ్ స్టేట్‌మెంట్‌ను పోలీసులు రికార్డు చేశారు. దాదాపు రెండు గంటల పాటు విచారణ జరిగింది.విచారణ అనంతరం జైపాల్‌యాదవ్ మాట్లా డుతూ.. తిరుపతన్నకు తాను ఇచ్చిన రెండు ఫోన్ నెంబర్లు ట్యాపింగ్ అయ్యాయని వివరణ ఇవ్వాలని నోటీసులు ఇచ్చారని తెలిపారు. రెండు కుటుంబాల మధ్య విభేదాలు ఉండడంతో ఇద్దరి నంబర్స్ ఇచ్చినట్లు చెప్పారు.ఆ రెండుకాంట్రాక్టులకు చెందిన వారు రాజకీ యాలకు సంబంధం లేదన్నారు.నాకు ఓ కుటుంబ వివాదం పరిష్కా రం కోసం అడిషనల్ ఎస్పీ తిరుపతన్నను కలిశాను. తిరుపతన్న మా సామాజిక వర్గానికి చెందిన వాడు కావడంతో కుటుంబ వివాదాన్ని ఇద్దరం పరిష్కరించాము. నేను ఇచ్చిన రెండు ఫోన్ నంబర్లు తిరుపతన్న ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు పోలీసులు వివరణ కోరారు. వారు కొన్ని ఆధారాలు ముందు పెట్టి విచారణ చేశారు. పోలీసులు అడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను.ఎప్పుడు విచార ణకు పిలిచినా నేను సహకరిస్తాను. ఈ ఇష్యూ పొలిటికల్‌కు సంబంధం లేదు అని జైపాల్ యాదవ్ స్పష్టం చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. ఇప్పటి వరకు కేవలం పోలీస్ ఆఫీసర్ల ప్రమేయానికి సంబంధించి విచారణ కొనసాగించారు. ఇప్పుడు పొలిటికల్ లీడర్ల ప్రమేయానికి సంబంధించి పోలీసులు ఆధారాలు సేకరించిన తర్వాత బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికీ నోటీసులు జారీ చేసి విచారణ చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే మాజీ ఎమ్మెల్యే లింగయ్యకు నోటీసులుజారీ చేసి దాదాపు రెండు గంటల పాటు విచారణ చేసి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. ప్రస్తుతం కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను విచారణకు హాజరు కావాలని చెప్పడంతో ప్రస్తుతం ఆయన జూబ్లీహిల్స్ పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఈ కేసులో ఐదోగా ఉన్న జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరి ఆధ్వర్యంలోనే విచారణ కొనసాగుతోంది. ఈ కేసుకు సంబంధించి కొన్ని కీలకమైన ఆధారాలు సేకరించారు. ఇప్పటి వరకు జ్యూడిషియల్ రిమాండ్‌లో ఉన్న నిందితులు భుజరంగరావు, రాధాకిషన్‌తో మాజీ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.మరోవైపు ఎన్నికలసమయంలో అడిషనల్ ఎస్పీతిరుపతన్నకు తనకు సంబం ధాలు ఉన్నాయన్న అభియోగాలు ఆరోపణలతో గతంలో లింగయ్యను విచారణ జరిపారు. ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్ కేసులో జైపాల్‌యాదవ్ పాత్ర ఏంటి అనేది క్లారిటీ రావాల్సి ఉంది. అయితేఈ కేసులో మాజీ ఎమ్మెల్యేలను నిందితులుగా చేర్చబోతున్నారా, సాక్షులుగా పెట్టబోతు న్నారా అనేది సస్పెన్స్‌గా మారింది. ఇప్పటి వరకు ఎస్ఐబీ పనిచేసిన అధికారులను, టాస్క్ ఫోర్స్‌లో పనిచేసిన డీసీపీ రాధాకిషన్ రావును విచారణ జరిపి.. వారికి సంబంధించిన ఆధారాలు సేకరించిన తర్వాత అందరినీ కూడా అరెస్ట్ చేసి జ్యూడిషిల్ రిమాండ్‌కు తరలించారు. ఇప్పుడు పొలిటికల్ లీడర్ల ప్రమేయానికిసంబంధించి విచారణ కొనసాగుతోంది. అప్పటి బీఆర్ఎస్‌లో కీలకంగా వ్యవహరించిన నేతలకు కూడా ఒకటి రెండు రోజుల్లో నోటీసులు జారీ చేసి విచారణ జరపాలని పోలీసులు భావిస్తున్నట్లుసమాచారం.వెస్ట్‌జోన్ డీసీపీ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలోనే ఇన్వెస్టిగేషన్ కొనసాగు తోంది.ఈ కేసులో అరెస్ట్‌అయిన అధికారులతో మాజీ ఎమ్మెల్యేలకు సంబంధాలు ఉన్నాయని, ఎన్నికల సమయంలో కొందరు వ్యక్తుల నెంబర్‌ను అధికారులకు పంపించి వాళ్ల ఫోన్ ట్యాప్ చేయించారనే అభియోగాలు, ఆరోపణలతోనే మాజీ ఎమ్మెల్యేలను పోలీసులు విచారిస్తున్నారు.

ఇసుక కొరత లేకుండా చూడాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

- కలెక్టర్, మైనింగ్ ఏడీతో సమీక్ష

మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 16,ప్రభాతవార్త: ఇసుక కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం జిల్లా కలెక్టర్, మైనింగ్ ఎడి, మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం లో జరుగుతున్న ప్రభుత్వ అభివృద్ధి పనులకు, ఇంటి నిర్మాణాలకు సంబంధించి ప్రస్తుతం ఇసుక కొరత లేకుండా చూడాల్సిన బాధ్యత మీ పైన ఉందని రెవెన్యూ,మున్సిపల్ , మైనింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి విజయేందిర బోయి, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి, మైనింగ్ ఎడి సంజీవ్ కుమార్, మున్సిపల్ డిఇ బస్వరాజు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరుపై కల్వకుంట్ల కుటుంబం కుట్ర

◆ ప్రజలను ఉసిగొల్పి కలెక్టర్‌పై దాడి

◆ పోలెపల్లి సెజ్ ఏర్పాటులో మే రాజకీయం చేయలే..

◆ సిద్దిపేట, సిరిసిల్లలో యువతకు లక్ష ఉద్యోగాలు

◆ మా మహబూబ్‌నగర్ జిల్లా ఏం పాపం చేసింది

◆ కేటీఆర్‌పై ఎమ్మెల్యే యెన్నం ఫైర్

మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 16, ప్రభాతవార్త: పాలమూరును అభివృద్ధి చేయ కుండా కల్వకుంట్ల కుటుంబం కుట్రలు చేస్తుంది అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఎమ్మె ల్యే క్యాంపు కార్యాలయం లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సమావేశంలో ఆయ న మాట్లాడుతూ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా అంటేనే కల్వకుంట్ల కుటుంబం ఒంటికాలిపై నిలబడి జిల్లా అభివృద్ధిని మోకాళ్ళు అడ్డు పెడుతుందని ఆయన మండిపడ్డారు. కరీంన గర్ వదిలి మహబూబ్‌నగర్ జిల్లాకు వలస వచ్చిన కేసిఆర్ ను చేరదీసి గుండెలో పెట్టు కొని అక్కున చేర్చుకుని కేసిఆర్‌ను గెలిపించిన మహబూబ్ నగర్ అభివృద్ధికి ఆటంకం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ఆయన ప్రశ్నించారు.కాలేశ్వరం కంటే ముందుపాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభించినప్పటికీ మధ్యలోనే నిలిపి, అదే ఉత్తర తెలంగాణ మెదక్, కరీంనగర్ లోని కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా లక్షకోట్లతో సాగు నీరు అందించే ప్రయత్నం చేశారని అన్నారు. కొడంగల్ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా లోని అత్యంత వెనుకబడిన ప్రాంతమని,వారి జీవితాల్లో వెలుగు నింపాలని ఈ ప్రాంతపు బిడ్డ ముఖ్యమంత్రి గా ఎదిగి వారి కష్టసుఖాల్లో పాలు పంచు కోవాలని తనను ఎన్నుకున్నందుకు వారి రుణం తీర్చుకోవాల్సిన అవకాశం వచ్చి వెనుక బడిన కొడంగల్ ప్రాంతంలో ఇండస్ట్రీయల్ ఏరియాగా మార్చే ప్రయత్నంలో భూసేకరణ చేస్తుంటే, ఏమిటికి ఏమి కాలేదని, ఆదిలోనే హంస పాదు అన్నట్లు కేటిఆర్, హరీష్ రావు ప్రజలనుఉసిగొల్పి మొన్న కలెక్టర్‌పైనే హత్యాయత్నం చేశారని ఆయన ఆరోపిం చారు. సిరిసిల్ల, సిద్దిపేట రెండు నగరాలు కూడా 45కిలోమీటర్ల దూరంలో ఉన్న నగరాలను ఒక క్లస్టర్ గా ఏర్పాటు చేసుకొని,ఎన్నో ఇండస్ట్రీ లను ఏర్పాటు చేసి, లక్ష ఉద్యోగాలుదాకా అక్కడి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించారని, మరి మనమహా బూబ్ నగర్ జిల్లా ఏమి పాపం చేసిందని ఆయన విరుచుకుపడ్డారు. అమాయకులైన కొందరు గిరిజనులను ముందు ఉంచుకుని తన రాజకీయ గూండాలను ముందు పెట్టుకొని జిల్లా కలెక్టర్ పైన దాడి చేయడం హేయమైన చర్య అని దానిని పూర్తిగా ఖండిస్తున్నామని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు బతుకమ్మ చీరలు,కేసిఆర్ కిట్లు పేరున సంవత్సరానికి రూ.500కోట్లు సిరిసిల్లకుఇచ్చుకున్నారని ఆరోపించారు. వెనుకబడిన కొడంగల్ 75సంవత్స రాలలో లేని అభివృద్ధి రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి కాగానే కొడంగల్ నియోజకవర్గంలో మెడికల్, ఇంజనీరింగ్, అగ్రికల్చర్ కళాశాలతో పాటు మహబూబ్ నగర్ లో ఇంజనీరింగ్, లా కళాశాల ఏర్పాటు, ఐటిఐ కళాశాల ను అప్ గ్రేడ్ చేసుకొని ఎటిసి సెంటర్ చేసుకొన్నామని, దేవరకద్రలో డిగ్రీ కళాశాల, జడ్చర్లలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తా వుంటే సహకరించాల్సిందిపోయి రాక్షసు లుగా పాలమూరు ప్రజలమీద పడ్డారని తెలిపారు. గతంలో పోలేపల్లి సెజ్ ఏర్పాటు చేసిన సందర్భంగా మేము ఆనాడు రాజకీ యాలు పక్కన పెట్టి, బాధ్యతా రహితంగా కొట్లాడ లేదని, కలిసిమెలిసి జడ్చర్ల సెజ్‌లో ప్రజల కోసం పని చేశామని ఇప్పుడు సుమారు 30 వేలమందికి ఉపాధి అవకాశాలు లభించాయని ఆయన చెప్పారు. మీరంటే చేసిన మేలును మరిచిపోతారని, మేము అలా కాదని, మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల రుణం, ఈ మట్టిరుణం తీర్చుకొంటామని, రానున్న 5 సంవత్సరాల కాలంలోనే అభివృద్ధి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన వారికి నష్టపరిహారాన్ని అందిస్తామని, మీహయాంలో పాల మూరు రంగారెడ్డి ఎత్తిపో తల పథకం ప్రాజెక్టు కోసం సేకరించిన భూములకు నష్టపరిహారం ఇవ్వలేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకాతాము ఇచ్చామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ప్రజల కడుపు కొట్టొద్దని హితవు పలికారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కరి అనితా,గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు మధు సూదన్‌రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శిసిరాజ్ ఖాద్రి, నాయకులు సీజే బెనహర్, ఏర్పులనాగరాజు, జేసీఆర్, రఘుపతిరెడ్డి పాల్గొన్నారు.

మాటలతో మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

● మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ డీకే అరుణమ్మ

ఆత్మకూరు నవంబరు 16 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం పాలనను గాలికి వదిలేసి మాటలతో ప్రజలను మభ్యపెడుతోందని మహ బూబ్‌నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు శనివారం రోజు ఆత్మకూరు మండలంలోని మూల మల్ల గ్రామంలో క్రీడా ప్రాంగణానికి భూమి పూజ నిర్వహించిన అనంతరం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆమె ప్రసంగించారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెం టీలను గాలికి వదిలేయడమే కాకుండా పూటకో సమస్య లేవనె త్తుతూ ప్రజల దృష్టిని మరలచేందుకు కుట్టిన ప్రయత్నాలు చేస్తుం దని ఆమె అన్నారు గత శాసనసభ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయకుండా ఇతర రాష్ట్రాలలో ప్రచా రం నిర్వహిస్తూ రుణమాఫీ పూర్తిగా అమలు చేశామంటూ అంతే కాకుండా 50వేల ఉద్యోగాలను ఏడాదిలోపే నియామకాలు చేపట్టిన ట్లుగా ఏకంగా ప్రధాని మోదీకే సవాలు విసిరే రేవంత్ రెడ్డి ప్రస్తు తం తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూసి సిగు పడాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు హైడ్రా పేరుతో హైదరా బాద్ బ్రాండ్ ఇమేజ్ ని దెబ్బ తీయడమే కాకుండా పేదల ఇళ్లను కూల్చేస్తూ కంటికి కునుకు లేకుండా చేస్తున్నాడని ఆమె అన్నారు. గత ముఖ్యమంత్రి సమగ్ర కుటుంబ సర్వే నిర్వహిస్తున్న సమయం లో సర్వేను తీవ్రంగా వ్యతిరేకించిన ముఖ్యమంత్రి ప్రస్తుతం కులగరణ పేరిట ప్రజల వ్యక్తిగత విషయాలను సేకరించడం ఎంత వరకు సమంజసం అని ఆమె ప్రశ్నించారు అంతకు ముందుగా గ్రామంలోని బిజెపి జెండాఆవిష్కరణ అనంతరం పాండురంగ స్వామిదేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మూల మల్ల గ్రామవాస్తవ్యులు పద్మజారెడ్డి గ్రామంలో క్రీడాకారుల అభి వృద్ధి కోసం రెండు ఎకరాల స్థలాన్ని ఉచితంగా ప్రభుత్వానికి అందజేయడంతో అదే స్థలంలో ఎంపీడీకే అరుణమ్మ క్రీడా ప్రాంగ ణానికి ప్రహరీ గోడ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. తన వంతు సహాయంగా ఎంపీ నిధుల నుండి పది లక్షల రూపాయలను తక్షణమే ప్రహరీ గోడ నిర్మాణానికి విడుదల చేయనున్నట్లుగా ఎంపీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో స్థల దాత పద్మజా రెడ్డి వనజా రెడ్డి భరత్ బీజేవైఎం రాష్ట్ర నాయకులు మీరువరాజు బిజెపి జిల్లా నాయకులు ఎం అశోక్ కుమార్ క్యామ భాస్కర్ శ్రీనివాస్ గౌడ్ తది తరులతోపాటుగాపలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏ ఒక్క విద్యార్థి ఫెయిల్ అవకుండా చర్యలు చేపట్టాలి

● డిసెంబర్ 1 నుంచి ప్రత్యేక తరగతులు ప్రారంభించాలి : వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

సమావేశంలో మాట్లాడుతున్న వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి నవంబరు16 ప్రభాతవార్త: ఈ విద్యా సంవత్స రంలో వనపర్తి జిల్లాలోని కే.జి.బి.విలు, ఆశ్రమ పాఠశాలలు, సంక్షేమ పాఠశాలల్లో చదువుకుంటున్న ఏ ఒక్క విద్యార్థి పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో ఫెయిల్ కాకుండా డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో కే.జి.బి.వి, ఆశ్రమ పాఠశాలలు, బెస్ట్ ఎవెలబుల్ పాఠశాలల స్పెషల్ ఆఫీసర్లు, ప్రిన్సిపాల్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. గత విద్యా సంవత్సరంలో ఆయా విద్యాలయాలు, పాఠశాలల నుండి 10 వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ఉత్తీర్ణత వివరాలను అడిగి తెలుసు కుని, ఆయా విద్యాలయాల్లో విద్యార్థులు ఫెయిల్ కావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం ఫలితాల ఆధారంగా చేసుకొని ఎక్కువ మంది విద్యార్థులు ఏ సబ్జెక్టులో ఫెయిల్ అయ్యారు అందుకు గల కారణాలు ఎంటి, ఇప్పుడు ఏ విద్యార్థి ఏ సబ్జెక్టు లో వెనుకబడి అన్నాడో తెలుసుకొని వెనుకబడిన విద్యార్థులకు డిసెంబర్ 1 నుంచే ప్రత్యేక తరగతి నిర్వహించాలని స్పెషల్ ఆఫీసర్లను ఆదేశించారు. ఈ సారి ఒక్క విద్యార్థి ఫెయిల్ కాకుండా చూసుకోవాలని, అదేసమయంలో చురుకుగా ఉన్న విద్యా ర్థులను గుర్తించి వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు. దీనికొరకు జిల్లా యంత్రాంగం నుండి ఎలాంటి సహకారం కావా లన్న అందించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. విద్యార్థులలో స్ఫూర్తి నింపడానికి డాక్టర్లు, అడిషనల్ కలక్టర్, తాను సైతం వచ్చి విద్యార్థులతో మాట్లాడి స్ఫూర్తి నింపేందుకు ప్రతి శుక్రవారం ఒక గంట సమయం శేషన్ ఏర్పాటు చేయాలని సూచించారు. వార్షిక పరీక్షలు మార్చిలో ఉంటాయని అనంతరం ఏప్రిల్ నుండి వివిధ కళాశాలల్లో చెరికకు పోటీ పరీక్షలు ఉంటాయి కాబట్టి ఇప్పుడు చాలా విలువైన సమయమని ఈ సమయాన్ని ఇప్పటి నుంచే సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.ఈ.ఒ గోవింద రాజులు, జి.సి.డి. ఒ శుభలక్ష్మి,కే.జి.బి.విలస్పెషల్ ఆఫీసర్లు,ప్రిన్సి పాల్‌లు పాల్గొన్నారు.

సహకార సంఘాల ద్వారా యువతకు నైపుణ్య శిక్షణ

● సాగులో సాంకేతికతను జోడించాలి

● 71వ అఖిల భారత సహకార వారోత్సవాలు

● కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబరు16 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్స్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే 18వేల కోట్లు రుణ మాఫీ చేశామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. రూ.2లక్షణ వరకు రుణ మాఫీ చేస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని పీఏసీఎస్ భవనంలో 71వ అఖిల భారత సహకార వారోత్సవాలను కల్వకుర్తి పీఏసీఎస్ అధ్యక్షులు తలసాని జనార్దన్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావే శానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సహకార సంఘాల ద్వారా యువతలో నైపుణ్యాలను పెంపొందించేదుకు శిక్షణ కార్యక్రమాలు కాంగ్రెస్స్ ప్రభుత్వం సహ కార సంఘాల ద్వారా చేపడుతుందన్నారు. రైతు రుణమాఫీ విషయంలో సాంకేతిక కారణాల వల్ల కొంత మందికి రుణం మాఫీ కాలేదని, రానున్న రోజుల్లో అర్హులైన అందరికీ రుణ మాఫీ చేస్తామ న్నారు.కాంగ్రెస్స్ ప్రభుత్వం హయంలో సహకార సంఘం ప్రోత్స హించి సంబధిత సంఘాలను బలోపేతం చేశామన్నారు. రైతుల ను, మహిళను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు సహకార సంఘం లు తోడ్పాటునిస్తాయన్నారు.సాగు నీటిని సద్వినియోగం చేసుకో వాలని, వేల కోట్లు ఖర్చు చేసి తెచ్చిన సాగు నీరు వృధా చేయ వద్దని ఎమ్మెల్యే రైతులను హితవు పలికారు. సాగునీరు అందని గ్రామాలకు పట్టెం ద్వారా నీళ్లు వస్తాయని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. 6436 మంది రైతులు సహకార సంఘంలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. రైతులు వాణిజ్య పంటల సాగు వైపు దృష్టి సారించా లని, సహకార రంగంలో సాంకేతికత పెంపొందించేందుకు కృషి చేయాలన్నారు. సహకార రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పనతో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు, ఉపాధి అవకాశాలు మెరుగవు తాయని పేర్కొన్నారు. రైతు వరి ధాన్యానికి 500 బోనస్ అందిస్తు న్నామని అన్నారు. రైతులు వరి ధాన్యాన్ని సరైన తేమ ఉండేటట్లు చూడాలని పేర్కొన్నారు. రైతులు సాగు స్వరూపాన్ని మార్చు కోవాలని ఎమ్మెల్యే సూచించారు. సాగులో సాంకేతికతను జోడించి అధిక దిగుబడులు పొందాలని ఆయన పేర్కొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యేను చైర్మన్ తలసాని జనార్దన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సహకార సంఘం ఎం.డి అన్నపూర్ణ, జాయింట్ రిజిస్టర్ పరిమళ తుమ్మ ప్రసాద్, నాగర్ కర్నూల్ డిసిఒ రఘునాథరావు సూపరిండెంట్ మధు రావు, నాగర్ కర్నూల్ పిఏసిఎస్ అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి,వెంకట రెడ్డి, విష్ణు,సురేందర్ రెడ్డి,పిఏసిఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, కౌన్సిలర్లు ప్ర

వసతి గృహాన్ని ప్రారంభించిన ఎంపీ

ధన్వాడ, నవంబరు16 ప్రభతవార్త: ధన్వాడ మండలంలోని గున్ముక్ల కడపరాయ స్వామి దేవాల యం దగ్గర వసతి గృహాన్ని ¯పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రారంభించారు. గున్ముక్ల గ్రామంలో స్వయంభూ కడపరాయ దేవస్థానం దగ్గర ఆలయ కమిటీ చైర్మన్ చిన్నగౌని శ్రీనివాస్‌రెడ్డి తన స్వంత నిధులతో భక్తుల కొరకు నిర్మించిన వసతి గృహాన్ని పాలమూరు పార్ల మెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ ప్రారంభించారు. ఆలయ కమిటీ సభ్యులు మరియు పూజారి నాగార్జున ఎంపి అరుణమ్మకు స్వాగతం పలికి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.. ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ డెవలప్మెంట్ కొరకు అభ్యర్థించగా ఎంపి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవాలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

వసతి గృహాన్ని ప్రారంభిస్తున్న ఎంపి అరుణమ్మ

చంద్రాస్‌పల్లి హైస్కూల్ విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ

కోయిలకొండ,నవంబరు16 ప్రభతవార్త: మండలంలోనీ తిరుమలం పల్లి గ్రామానికి చెందిన కూర శివకుమార్, చంద్రాస్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు శని వారం పరీక్ష ప్యాడ్లు,పెన్నులు, పెన్సిళ్లు పంపిణీ చేశారు.దీంతోపాటు 25 మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్ష ఫీజు చెల్లించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతా లలో నీ ప్రభుత్వ పాఠ శాలలో చదువుతున్న పేద విద్యార్థులను ఆదుకోవడమే నా ముందు నా లక్ష్యం అని ఆయన అన్నారు. మారుమూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కష్టపడి చదువుకొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలబడాలని ఆయన విద్యార్థులకు సూచించారు. చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదం డ్రులకు పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆయన అన్నారు. విద్యార్థుల కోసం ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్స్,పరీక్ష ఫీజు చెల్లించడంతో పాఠశాల ఉపాధ్యాయులు ,గ్రామస్తులు కూర శివ కుమార్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా ప్యాడ్లు పంపిణీ చేస్తున్న శివకుమార్

ఎంబీపి విద్యార్థులకు ఒకరోజు శిక్షణ

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబరు16, ప్రభతవార్తఃఃః

శేషవాహనంపై ఊరేగిన స్వామివారు

దేవరకద్ర,నవంబరు16 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటే శ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు శేషవాహనంపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. అమితే కార్తికపౌర్ణమి సందర్భంగా స్వామి వారి శేషవామనసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు.ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి శేషవాహనసేవను ధ్వనికట్ట వరకు నిర్వహించారు. అక్కడ కూడ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పురోహితుల వేదమంత్రాలు,భక్తుల హరినామశ్మరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతోపులకరించిపోయారు.ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు.అక్కడ వివిదపూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు. **అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు:** మన్యంకొండలో శేషవాహనసేవ సందర్భంగా స్వామి వారు శేషవాహనంపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమి చ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లానలుమూలల నుండిభక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమం లో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఒ శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మాయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి, సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఆదర్శంగా ఉండాలి : విశ్రాంత డీఈవో విజయ్‌కుమార్

జడ్చర్ల, నవంబరు 16, ప్రభాతవార్తః బాపు బాటలో సత్యశోధన పాదయాత్ర గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ గాంధీ జ్ఞాన ప్రతిష్ఠ ఆధ్వర్యంలో రిటైర్డ్ డీఈవో విజయ్‌కుమార్ సారథ్యంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో చేపట్టిన వంద రోజులు..వెయ్యి కిలోమీటర్ల పాదయాత్రకు జడ్చర్లలో పలువురు ప్రముఖులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్చర్లలోని డా. బీఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో విజయ్‌కుమార్ మాట్లాడుతూ గాంధీ జీవిత చరిత్రను వివరించాడు. యువతరం అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. డిగ్రీ చదువుతున్న విద్యార్థులకు బాధ్యత పెరిగిందని, పుస్తకాలు చదవడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటాయన్నారు. యువతరం తమ ఆలోచనతో పరిశోధన చేయాలన్నారు. యువతరం పనిలో నిమగ్నమై ఉండాలని, సమాజం కోసం త్యాగం చేయాలని, సమాజం గురించి తెలుసుకోవాలన్నారు. తల్లిదండ్రులు, వృద్ధులను గురువులను గౌరవించాలని, ప్రపంచ దేశాలు కూడా మన దేశాన్ని గౌరవిస్తున్నాయన్నారు. గాంధీజీ ఆశయాలు కొనసాగిద్దామనిపిలుపునిచ్చారు. అందరూఆరోగ్యంగా ఆనందంగా దేశాన్ని సుపరిపాలన పరిపాలించాలని, ఆ బాధ్యత యువతరంపైనే ఉందని వివరించారు. అంకతకముందు కళాశాలలో గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బొటానల్ గార్డెన్‌లో మొక్క నాటి నీళ్లుపో శారు. ఈ కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ మాజీ చైర్మన్ బి శివకుమార్, ప్రొఫెసర్ ప్రసాద్,వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, సదాశివయ్య, గోనెల రాధాకృష్ణ, విట్టలయ్య, అయ్యన్న, తెలుగు సత్తయ్య, కాల్వ రామ్‌రెడ్డి, నడిమింటి శ్రీను, జిపి ప్రవీణ్, కృష్ణమోహన్, మేడిశెట్టి రామకృష్ణ, కృష్ణ కుమార్, బి రవిశంకర్,రాధాకృష్ణ, వందేమాతరం ఫౌండేషన్ మాధవరెడ్డి, పవన్, బాల్ శంకర్, మేధావులు, కళాకారులు ప్రముఖులు సమాజ సేవకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారు

దేవరకద్ర,నవంబరు 16 ప్రభాతవార్త: జిల్లాలోని ప్రధాన దేవాలయలో ఒకటైన దేవరకద్ర మండ లం చిన్నరాజమూర్‌లోని శ్రీ ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాలకు ముహూర్తం ఖరారైంది.వచ్చేనెల డిసెంబరు 13నుండి17 వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి.ఉత్సవాలలోని ప్రధాన ఘట్టమైన స్వామి వారి రథోత్సవం అదే నెల 15న జరుగనుంది.అయినప్పటికి దాదాపు నెల రోజుల పాటు భక్తులు స్వామి వారి దర్శనానికి తరలివస్తుంటారు.ప్రతి ఏడాది స్వామి వారు ఉత్సవాలు వైభవంగా జరుగుతాయి.అందులో భాగంగానే ఈ ఏడాది కూడ స్వామి వారి ఉత్సవాలకు నిర్వహకులు అన్నిఏర్పాట్లు చేస్తున్నారు.దీనికి గాను దేవస్థానం వద్ద భక్తుల సౌక ర్యార్థం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం చైర్మెన్ రాఘవేంద్రాచారి తెలిపారు.స్వామి వారి ఉత్సవాలకు జిల్లా నుండే గాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు అధికసంఖ్యలో హాజరవుతారు. ఉత్స వాలకు దేవరకద్ర నుండి చిన్నరాజమూర్ వరకు ఆర్టిసి ప్రత్యేక బస్సులను నడుపుతుంది.

మాదకద్రవ్యాల నిర్మూలనపై కరపత్రం విడుదల

పానగల్ నవంబరు 16 ప్రభాతవార్త: భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య పాన్‌గల్ మండల కమిటీ, మండల కార్యదర్శి కమలాకర్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై శ్రీనివాసులు యాదవ్ తోకలిసి గంజాయి డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం సమాజాన్ని కాపాడుదాం అనే అంశం పై కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఎస్సై శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు గడ్డి కోపుల మహేష్ లు మాట్లా డుతూ, విద్యార్థుల మేదస్సు ఆలోచనలు సమాజం అభివృద్ధి వైపు ఉండే విధంగా చదువులు కొనసాగాలని తెలిపారు. సమాజంలో విద్యార్థులు యువత చెడు మార్గం వైపు వ్యసనాలకు బానిస అవుతున్న పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. కాబట్టి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు వాటికి అలవాటు పడినవారు తమ ప్రాణాలను కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు.విద్యార్థులు మంచిలక్షణాలను అలవర్చుకొని విజ్ఞానవంతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. డ్రగ్స్ మారుమూల గ్రామాలకు పట్టణాలకు వ్యాప్తి చెందడం అత్యంత ఆందోళన కలిగించే విషయా లని అన్నారు.నేటి యువత గంజాయి కొనడానికి డబ్బులు ఇవ్వలేదని కన్నవారిని కడతెరిచిన ఉదం తాలు ఎన్నో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు భీమయ్య, సిఐటియు మండల కన్వీనర్ సూర్యవంశం రాములు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పత్రిక దినోత్సవ వేడుకలు

కల్వకుర్తి, నవంబరు 16 ప్రభాతవార్త: కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం పత్రిక దినోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల కలిసి కేక్ కటింగ్ చేసి అందరికీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తినిపిం చారు.ఆనతరం అయన మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారిధిగా ఉంటూ అనునిత్యం ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెరవడంలోకీలక భూమిక పత్రికవిలేకరులదే అని అన్నారు. ప్రభుత్వ అందిస్తున్న సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రధాన పాత్ర మీడియామిత్రులదే అన్నారు.నిస్వార్థంగా సేవలు,గలం వినిపించేవారు పత్రిక విలేఖరుల అన్నారు. ఈసందర్భంగా జాతీయ పత్రిక దినోత్స వశుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని పత్రికల విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పాడి రైతులు ఆన్లైన్లో వివరాలను నమోదు చేసుకోవాలి

నాగర్‌కర్నూల్, నవంబరు 16 ప్రభాతవార్త: పాడి రైతుల సంక్షేమం, పశు సంరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పశువైద్యాధికారి కల్పన అన్నారు. ప్రతి ఒక్క పాడి రైతు, పాడి పశువుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకొని ప్రభుత్వం నుంచి అందే సబ్సిడీని సద్వి నియోగం చేసుకోవాలన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలోని ఉయ్యాలవాడ మున్సి పాలిటీలో పశుగణన చేపట్టారు. భారత్ పశుధాన్ అనే ఆప్‌లో రైతుల వివరములు, పశువులు, గొర్రెలు, మేకలు,కుక్కలు, కోళ్ళు మొదలగునవి ఆన్లైన్ ద్వారా నమోదు చేశారు. రైతులు తమ వివరములు మరియు తమ పశువుల వివరములు నమోదు చేసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సంతోష్, వీఏ అరుణ్, సన, ఓఎస్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా మలయాళస్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమ వార్షికోత్సవం

జడ్చర్ల, నవంబరు16, ప్రభాతవార్త: జడ్చర్ల మండలం పరిధిలోని గంగాపూర్ శివారులో మలయాళ స్వామి లక్ష్మీనారాయణ ఆశ్రమం 20వ వార్షికోత్సవం, రుద్రసహిత శతచండీయాగ కార్యక్రమాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం రుద్రాభిషేకం,లక్ష బిల్వార్చన,గీతా పారాయణం అనంతరం సీతారాముల కల్యాణ నిర్వహించారు. సాయంద్రం కార్తీక దీపాలు వెలిగించి రాత్రి ఊరేగింపుఉ అడుగులు భజన భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. పరమాత్మ నందగిరి స్వామి, శ్రీ వెంకటచరణ్ స్వామి, కృష్ణ చరణానంద భారతి , నిత్యానంద భారతి, శంకర్‌స్వామి కార్యక్రమాలు నిర్వహించారు. రెండో రోజు కార్యక్రమాల్లో భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుంది

నారాయణపేట టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త : నారాయణపేట జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న పిసి నెంబర్.2799 రాములు హెడ్ కానిస్టేబుల్ గా ప్రమోషన్‌పొంది శనివారం జిల్లా ఎస్పీయోగేష్ గౌతమ్‌ను ఎస్పీ కార్యాలయంలో మర్యాద పూర్వ కంగా కలిసి ఎస్పీ హెచ్‌సి ర్యాంక్ పట్టీలను తొడిగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భం గా ఎస్పీమాట్లాడుతూ పోలీస్ శాఖలో పదోన్నతి ఉత్సాహంతో పాటు మరింత బాధ్యత పెంచుతుందని విధి నిర్వహణలో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ మరింత ఉత్సాహంగా పనిచేస్తూ ప్రజలకు మంచి సేవలు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ ఖాళీపోస్ట్‌ల మెరిట్ లిస్ట్ విడుదల

నారాయణపేట టౌన్, నవంబరు16 ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం నారాయణపేట జిల్లాలోని సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నడుస్తున్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయాల్లో వివిధ కారణాలవల్ల ఏర్పడిన (3) ఖాళీలు పిజిసి ఆర్టి ఆంగ్లము (1) , సిఆర్టి తెలుగు (1) మరియు పియిటి (1) కాంట్రాక్టు పద్ధతిలో భర్తీక జులై 2023 లో ఆన్లైన్ పద్ధతిలో రాత పరీక్ష ద్వారా భర్తీకి సంబంధించి క్యాటగిరి ల వారీగా మెరిట్ కం రోస్టర్ టెంటేటివ్ ప్రొవిజినల్ లిస్టు 1 : 3 ప్రకారం జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎక్స్ అఫీషియో సమగ్ర శిక్ష నారాయ ణపేట కార్యాలయం నోటీస్ బోర్డ్ శనివారం రోజు ప్రకటిం'చింది. ఇట్టి జాబితాలో ఏవైనా అభ్యంత రాలు ఉంటే రేపు మద్యాహ్నం 3 గంటల వరకు జిల్లా విద్యాశాఖ అధికారి మరియు ఎక్స్ అఫీషియో సమగ్ర శిక్ష నారాయణపేట కార్యాలయము నందు సమర్పించాలి. ఆ తర్వాత వచ్చిన అభ్యంతరాలు ఎట్టి పరిస్థితులలోనూ పరిశీలించబడవని అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని డిఈవో అబ్దుల్ గని శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరుగుతుంది

● నాగర్‌కర్నూల్ జిల్లా బాదావత్ సంతోష్

బిజినేపల్లి, నవంబరు16 ప్రభాతవార్త: నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తం గా వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సాఫీగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు.మంగనూరు, లట్టుపల్లి గ్రామా ల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్ని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ తో కలిసి నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతో ష్ .రైతులకు ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న వడ్లకు ఎమ్మెస్పీకి అదనంగా ఒక్కో క్వింటాలుకు రూ500 బోనస్ వస్తుందని, రైతులు ఎవరు కూడా ఈ విషయంలో అధైర్య పడాల్సిన అవసరం లేదని, కొనుగోలు జరిపిన 48 గంటల్లోపే నేరుగా రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రైతులకు స్పష్టం చేశారు. కొనుగోలు ప్రక్రియను గురించి అక్కడ విధుల్లో ఉన్న అధికారులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వారి ధాన్యాన్ని కలెక్టర్ పరిశీలించి తేమశాతం వివరాలనుఅధికారులతో అడిగి తెలుసుకున్నారు.ఎలాంటి సమస్యలు లేకుండా కొనుగోలు ప్రక్రియను సాఫీగా నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశిం చారు.అనంతరం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రైతుల సమస్యలను కలెక్టర్ తెలుసుకున్నారు.రైతులకు ఏమన్నా సమస్యలు ఉంటే తనకు చెప్పాలని,వెంటనే వాటిని పరిష్కరిస్తామని కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని మాయమాటలు చెప్పే దళారులకు అమ్మి రైతులు ఎవరు కూడా మోసపోవద్దని సూచి ంచారు. రైతులు తమకు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్థానిక అధికారులకు వెంటనే

మంగనూరులో ధాన్యం కొనుగోలును పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్

సమాచారం అందించాలని కలెక్టర్ కోరారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు కావాల్సిన టార్పాలిన్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. కొనుగోలు జరిపిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు చేరేలా చర్యలు చేపట్టాలని, ముందస్తుగానే గన్ని బ్యాగులను సిద్ధం చేసుకోవాలని సూచించారు. వాతావరణం లో మార్పులు సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులకు వాళ్ళు సూచనలు సలహాలు అందిస్తామని, అందుకు అనుగుణంగా రైతులు జాగ్రత్తగా తీసుకునేలా చర్యలు చేపట్టినట్లు రైతులకు వివరించారు.కలెక్టర్ వెంట నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు, ఐకేపీ ఏపీఎం రజిత, సిసి కళావతి, మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు తదితరులు ఉన్నారు.

గ్రూప్-3 పరీక్ష సజావుగా నిర్వహించాలి

● గద్వాల జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ● పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్

గద్వాల నవంబరు 16 ప్రభాతవార్త: గ్రూప్-3 పరీక్షల నిర్వహణ కోసం పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ పరిశీలించారు.శనివారం జిల్లా కేంద్రంలోని దయా నంద విద్యా మందిర్ హైస్కూల్ ,నోబుల్ హైస్కూల్ లలో ఏర్పా టు చేసిన గ్రూప్ 3 పరీక్షల కేంద్రాలను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లా డుతూ, పరీక్షా కేంద్రాల్లోని అన్ని గదులు, హాల్ టికెట్ నంబర్ల చార్ట్, బయోమెట్రిక్, సి.సి టివి ల ఏర్పాటు, బ్లాక్ బోర్డులు, బెంచీ లు ఇతర ఏర్పాట్లను సమగ్రంగా తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రంలోని చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంట్ ఇంచార్జ్, పరిశీలకులకు పలు కీలక సూచనలు చేశారు. పరీక్షల నిర్వహణలో మంచి వాతావరణం ఉండేందుకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు ఆదేశిం చారు. విద్యుత్, నీటి సరఫరా నిరంతరం ఉండేలా చూడాలని, సీసీటీవీ పర్యవేక్షణ పూర్తిస్థాయిలో అమలు చేయాలని ఆదేశించారు. పరీక్షా సిబ్బందికి గుర్తింపు కార్డులు తప్పనిసరిగా అందజేయాలని అన్నారు. బయోమెట్రిక్ ప్రక్రియలో ఫోటోలు, వేలిముద్రలను

పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలిస్తున్న కలెక్టర్

ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. అభ్యర్థుల కోసం మంచి వాహనపార్కింగ్ సదుపాయం ఏర్పాటుచేయాలని అన్నారు. అధికా రులు ప్రతి ఒక్కరూసమన్వయంతో పనిచేసి,పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరగేలా చూడాలని అన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాఅదనపు కలెక్టర్‌నర్సింగరావు,రీజినల్ కోఆర్డినేటర్ రామ్మోహన్, చీఫ్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

గ్రూప్3 అభ్యర్థులకు కలెక్టర్ సూచనలు...

గద్వాల నవంబరు 16 ప్రభాతవార్త : ఈనెల 17,18 తేదీలలో గ్రూప్3 పరీక్షలు జరుగుతున్నందున పరీక్ష రాసే అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి అరగంట ముందు ఉ.9.00 నుండి 9.30 గంటలకు, మధ్యాహ్నం 2.30 గంటలకు చేరుకోవాలని అనంతరం గేట్లను మూసి వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఒక ప్రకటనలో తెలియజేశారు.అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ నుండి తమ హాల్ టికెట్లను డౌన్ లోడ్ చేసుకోని, దానిపై తాజా పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను అతికించాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు మొబైల్ ఫోన్లు, చేతి గడియారాలు, అనుమ తించడం జరగదని తెలియజేశారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్‌తో పాటు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఒక ఒరిజినల్ ఐడి కార్డు తీసుకెళ్లాలని సూచిం చారు. జిల్లాలో 8570 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్న అవసరం మేరకు 25 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిం దన్నారు. సెంటర్ల వారీగా సాయుధ చైతన్య ఇంగ్లీష్ మాధ్యమ పాఠశాలలో 456, జ్ఞానప్రభ జూనియర్ కాలేజిలో 288, శ్రీ వాగ్దేవి జూనియర్ కాలేజిలో 240, సరస్వతి హై స్కూల్ ఏసి క్యాంపస్‌లో 432 ,మెయిన్ క్యాంపస్ లో 432, నోబుల్ హై స్కూల్ ఇంగ్లీష్ మాధ్యమంలో 240, శ్రీ సరస్వతి టాలెంట్ హై స్కూల్‌లో 288,ఇండో ఇంగ్లీష్‌హై స్కూల్‌లో 240, మాంటిస్సోరి ట్రాడిషన్స్ హై స్కూల్‌లో 240, దయానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో 192, గవర్నమెంట్ బాలికల పాఠశాల లో 360, గవర్నమెంట్ జూనియర్ కాలేజిఫర్‌గర్ల్స్‌లో 228, ఎం.ఎ.యల్.డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజి లో 564, గవర్నమెంట్ జూనియర్ కాలేజి లో 432, అబ్రహం మెమోరియల్ హై స్కూల్ లో 240, విశ్వేశ్వరయ్య మెమోరియల్ హై స్కూల్ లో 231, నవోదయ డిగ్రీ కాలేజి ఫర్ ఉమెన్ లో 408, కాకతీయ హై స్కూల్ లో 240, గవర్నమెంట్ హై స్కూల్ ఫర్ బాయ్స్‌లో 360, కోటం మాణిక్యమ్మ జూనియర్ కాలేజి లో 240, విశ్వ భారతి టెక్నో స్లే స్కూల్ లో 408, ఎస్ వి ఎం డిగ్రీ అండ్ పీజీ కాలేజి లో 731, శ్రీ కృష్ణవేణి జూనియర్ కాలేజి లో 312, ఎస్ వి ఎం కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్ లో 384, గవర్నమెంట్ ప్రాక్టిసింగ్ హై స్కూల్ లో 384 మొత్తం 8,570 మంది పరీక్షలకు హాజరు కానున్నారు. పరీక్ష కేంద్రాలలో అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, అభ్యర్థులంతా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనలను పాటిస్తూ, ఒత్తిడికిలోను కాకుండా ప్రశాంత వాతావ రణంలో పరీక్షలు రాయాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

అనుమానిత వ్యక్తులపై నిఘా పెట్టాలి

● జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

గోపాల్‌పేట నవంబరు 16 ప్రభాతవార్త: గోపాల్ పేట్ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ను శనివారం రోజు వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆకస్మికంగా తనిఖీ చేసి,స్టేషన్లో రికార్డ్స్ ను, పరిస రాలను పోలీస్టేషన్ రిసెప్షన్, లాకప్ ,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం, పరిసరాలను పరిశీలించారు. పోలీస్టేషన్ పరిధిలో ఎక్కువగా ఎలాం టి నేరాలు జరుగుతున్నాయి, ఏ ఏ ప్రాంతాలలో నేరాలు, ఎక్కువ గా జరుగుతున్నాయి, ఎస్సై, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు వివరా లు, నేరస్థుల ప్రస్తుత పరిస్థితులు ఏవిధంగా ఉన్నవి తదితర వివరాలను పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను గోపాల్ పేట్ ఎస్సై నరేష్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ విధుల పట్ల అంకితభావంతో ఉండాలని, ప్రజలకు ఎల్లప్పుడుఅందుబాటులో ఉండాలనిపేర్కొన్నారు. న్యాయ బద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసుల భాధ్యతని ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. గోపాల్ పేట్ మండలంలో అనుమానిత వ్యక్తులు ఎప్పుడు కనిపిం చినా వెంటనే తనిఖీ చేయాలని సూచించారు. అక్రమ మార్గంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాల నివారించడానికి కృషి చేయాలని తెలిపారు.

రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ

ఆర్థిక నేరాలకు కట్టడి చేయడానికి సీసీ టీవీ కెమెరాలు అమర్చే విధంగా ప్రజలకు చైతన్య పరచాలని పేర్కొన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్యను పరిష్కరించేలామాడాలని, అలాగేబ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24(7) గస్తీ నిర్వహించేటట్లు సిబ్బంది ద్వారా చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం సాయంత్రం విజిబుల్ పోలీసింగ్ లో భాగంగా వాహనాల తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. రాత్రి పెట్రోలింగ్ అధికారులు లాడ్జిలు, పాత నేరస్తులను తనిఖీ చేయాలని తెలిపారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించే వారిపై కేసులు నమోదుచేయాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణ గురించి గ్రామాలలోపట్టణాలలో, ప్రజలకు గ్రామ పోలీస్ అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాలలో సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలి

● అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు

వనపర్తి ప్రతినిధి నవంబరు 16 ప్రభాతవార్త: వరి ధాన్యం కొనుగో లు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలున్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ వెంకటేశ్వర్లు ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ధాన్యం కొనుగోలు అంశంపై ఏపీఎంలు, పిఏసిఎస్ ల సీఈఓలతో సమావేశం నిర్వహించారు.మండలాల వారీగా మొత్తం ఎన్ని పీపీసీ లు ఇప్పటికే ప్రారంభమయ్యాయి,ఇంకా ఎన్ని పీపీసీలు ప్రారంభం కావాల్సి ఉంది అనే విషయాలపై ఆరా తీశారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఏపీఎంలు, సీఈఓ లు తమ పరిధిలో ఉన్న పీపీసీ లను ప్రతిరోజు సందర్శించి ధాన్యం తేమ తనిఖీ చేయాలని ఆదేశిం చారు. పీపీసీలలో ధాన్యం కొనుగోలు విషయంలో ఏ విధమైన సమస్యలు ఉన్నా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఏ కొనుగోలు కేంద్రంలోనూ ధాన్యం తీసుకోవట్లేదు అనే ఫిర్యాదులు రాకూడదని చెప్పారు. సన్న రకం వరి ధాన్యం కొనుగోలు చేసేటప్పుడు తేమ కచ్చితంగా 14 శాతం లోపే ఉండా లని, అంతకుమించి ఎక్కువ ఉంటే అసలు కొనుగోలు చేయవద్దని చెప్పారు. ఎక్కువ తేమ శాతం ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయమని ఎవరు ఒత్తిళ్లు చేసిన తీసుకోవద్దని చెప్పారు. తేమశాతం సరిగా వస్తే వెంటనే కొనుగోలు చేసి రైతులకు త్వరగా నగదు పడే విధంగా చర్యలు తీసుకోవాలని చెప్పారు. తూకాలు, గన్నీ బ్యాగులు,తేమ కొలిచేయంత్రాలు, టార్పాలిన్ కవర్లు,కాలిబర్ మీటర్లు ఇంకా ఏమైనా అవసరమైతే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. సమావేశంలో డిసిఓ ప్రసాదరావు, సివిల్ సప్లై అధికారి కాశీ విశ్వనాథ్, సివిల్ సప్లై డి ఎం వైపి రమేష్, డి ఆర్ డి ఓ ఉమాదేవి, జిల్లా మార్కెటింగ్ అధికారి స్వరణ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలి

లింగాల, నవంబరు 16 ప్రభాతవార్త: ఉపాధ్య

గ్రూప్-3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

నారాయణపేట టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త: తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్3 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శనివారం ఒక ప్రకట నలో పేర్కొన్నారు. నారాయణపేట జిల్లాలో 4024 మంది అభ్యర్థులతో పాటు, 15 మంది దివ్యాంగ అభ్యర్థులుగ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 13 పరీక్ష కేంద్రాలు ఏర్పా టు చేయడం జరిగిందన్నారు.ఈ పరీక్షలలో 4 ఫ్లయింగ్ స్క్వాడ్, 45 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీ సర్లు, 4 రూట్ ఆఫీసర్లు, 13 మంది చీఫ్ సూపరెండెంట్లను నియమించినట్లు తెలిపారు. కలెక్టరేట్ లోని ప్రజావాణి హాల్ లో మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పగ్డబ్బందీగా పోలీస్ బందోబస్తు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యా లు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులంతా నిర్దేశించిన సమ యానికి పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. నవంబర్ 17వ తేదీన పేపర్ 1 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమ తించనున్నట్లు తెలిపారు. పేపర్ 2 పరీక్ష మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభం కానుండగా 1:30 లోపే కేంద్రంలోకి అనుమతించనున్నట్లు తెలిపారు. నవంబర్ 18వ తేదీన పేపర్ 3 పరీక్ష ఉదయం 10 గంటల నుండి ప్రారంభం కానుండగా, అభ్యర్థులను 8:30 వరకే లోపలికి అనుమ తించనున్నట్లు తెలిపారు.నిర్దేశిత సమయందాటిన తర్వాత, అభ్యర్థులను లోపలికి అనుమతించేది ఉండదని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులు ఇటీవలి దిగిన పాస్ పోర్ట్ సైజు ఫోటో అంటించిన హాల్ టికెట్, బ్లూ లేదా బ్లాక్ పెన్ను,ఐడెంటిఫికేషన్ ప్రూఫ్‌తీసుకొని రావలసి ఉంటుందని, ఎటు వంటి ఎలక్ట్రానిక్ వస్తువులు అనగా మొబైల్ ఫోన్స్, బ్లూటూత్, క్యాలిక్యులేటర్, గడియారాలు, ఆభరణాలు, షూస్,టోపీ మొదలగునవి తీసుకుని రావద్దని సూచించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో 144సెక్షన్ అమలు,విద్యార్థులకు చెక్‌చేసి పంపడంతదితర అన్ని ముందస్తు ఏర్పాట్లు పకడ్బం దీగా చేస్తున్నట్లు తెలియజేశారు. పరీక్షా కేంద్రాల్లో విధులు నిర్వహించనున్న సిబ్బంది ముందుగానే అన్ని కేంద్రాలను తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించాలని సూచించారు. పరీక్షా సమయానికి అభ్యర్థులుహాజరగుటకు ప్రత్యేకంగా అన్నిరూట్లలో బస్సులు అదనంగా నడపాలని ఆర్టీసీ అధికా రులకు ఆదేశాలు జారీ చేశారు.అదేవిధంగాపోలీస్ శాఖ పూర్తిగా బందో బస్తును నిర్వహించాలని .పరీక్షకేంద్రాలకుమూడు కిలోమీటర్లపరిధిలో అన్నిజిరాక్స్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్

చిన్నచింతకుంట, నవంబరు16 ప్రభాతవార్త: మండల మహిళా సమాఖ్య సహకార సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి అధికారులను ఆదేశించారు శనివారం సాయంత్రం మండలంలోని లాల్ కోటలో సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఎవరు అధి కారులు లేకపోవడంపై ఆరా తీశారు , నెల్లికొండి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు పరిశీలించారు అప్పుడే లారీకి ధాన్యం బస్తాలను నింపుతుండగా తేమ శాతాన్ని అధికారులు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వ నిబంధనల మేరకు తేమ శాతం ఉండాలని అధికారులకు సూచించారు మిల్లర్ల నుంచి ఎలాంటి సమస్య ఉందా అని ఏటీఎం విష్ణు చారిని అడిగి తెలుసుకున్నారు కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లుకు పంపించాలని ఆమె సూచిం చారు ధాన్యంలో తాలు రాళ్లు లేకుండా పరిశుభ్రం చేయుటకు ప్యాడి క్లీనర్ను ఉపయోగించా లన్నారు ధాన్యం బిల్లులను వెంటవెంటనే చేసి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు చేయాలని అధికారులను ఆదేశించారు జిల్లా కలెక్టర్ వెంట మండల తహసిల్దార్ ఎల్లప్ప తదితరులు ఉన్నారు

సదర్ సమ్మేళనానికి ఎంపి డీకే అరుణకు ఆహ్వానం

నారాయణపేట టౌన్, నవంబరు 16 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 25వ తేదీన అఖిల భారత యాదవ సంఘం తలపెట్టిన సదర్ సమ్మేళన కార్యక్రమం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జరుగనుంది. పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ కు శనివారం ధన్వాడ మండలం గున్ముకుల గ్రామంలో యాదవ సంఘం నాయకులు కలిసి ఆహ్వానించడంతో సానుకూలంగా స్పందించారు. ఎంపీని ఆహ్వానించేందుకు వెళ్లిన వారిలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా నాయకులు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రఘువీర్ యాదవ్, యాదవ యువత సభ్యులు జూనియర్ లడ్డుయాదవ్, మనివర్ధన్ యాదవ్ కుమార్,అక్షయ్ కుమార్ యాదవ్,గోపాల్ యాదవ్ మహాసభ సీనియర్ నాయకులు రామచంద్ర యాదవ్, అంజి యాదవ్, చిన్నయ్య యాదవ్, చేన్నకేశవులు యాదవ్,ఉషన్న యాదవ్, తిరుపతి యాదవ్, నాగులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జిఎఫ్ జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు జిల్లా క్రీడాకారుడు

మహబూబ్‌నగర్, నవంబరు 16 ప్రభాతవార్త: ఈనెల 18వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఛత్తీస్ గడ్ రాష్ట్రం రాజ్‌గౌన్ లో జరిగే 68 వ ఎస్ జి ఎఫ్ అండర్ 17 జాతీయస్థాయి బాలుర ఛాంపియన్ షిప్ పాల్గొనే తెలంగాణ రాష్ట్ర స్థాయిబాస్కెట్‌బాల్ అండర్17 బాలుర జట్టుకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని తక్షశిల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న ద్రోణదత్తా జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ద్రోణదత్తా ఈనెల 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు కేస ముద్రంలో జరిగిన రాష్ట్ర స్థాయి బాస్కెట్ బాల్ అండర్ 17 పోటీలలో తనలో ఉన్న నైపుణ్యాలను కనబరిచి రాష్ట్రస్థాయి జట్టుకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా బాస్కెట్ బాల్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మక్సాయిడ్ బిన్ అహ్మద్ జాకీర్‌అద్వకేట్, నసరుల్లా హైదర్, జాతీయస్థాయి బాస్కెట్ బాల్ పోటీలకు ద్రోణదత్తా ఎంపిక కావడం పై హర్షం వ్యక్తం చేశారు. మరిన్ని శిఖరాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ బాస్కెట్ బాల్ సంఘం ఉపాధ్యక్షుడు కె. శుభాన్ జి, నిర్వాహక కార్యదర్శి మీ ఖాలేద్ అలీ, సహాయక కార్యదర్శి మహమ్మద్ ఇలియాస్, వ్యాయామ ఉపాధ్యాయులు ఫరూక్ ముకరం, పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అభినందించారు.

పాలమూరు విశ్వవిద్యాలయ హాకీ జట్టుకు ఎంపిక

మహబూబ్‌నగర్, నవంబరు 16 ప్రభాతవార్త: తమిళనాడు రాష్ట్రంలోని డాక్టర్ అంబేద్కర్ లా విశ్వవిద్యాలయం లో జరిగే సౌత్ జోన్ జాతీయ స్థాయి హాకీ పురుషుల చాంపియన్‌షిప్ లో పాలొ నేటకు శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో పాలమూరు విశ్వవిద్యాలయ హాకీ పురుషుల జట్టుకు ఎంపిక నిర్వహించినట్లు పాలమూరు విశ్వవిద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయుడు డా. వై.శ్రీనివాస్ తెలిపారు. ఎంపికలకు పాలమూరు విశ్వవిద్యాలయ ఆవరణలో ఉన్న డిగ్రీ పీజీ వివిధ కళాశాల నుండి 80 మంది హాకీ క్రీడాకారులు పేర్కొన్నారు. హోరాహోరీగా పోటీపడే క్రీడాకారులను పాలమూరు విశ్వవిద్యాలయ పురుషుల హాకీ జట్టుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. గతంలో హాకీ జట్టు ప్రీ క్వార్టర్ ఫైనల్ కు చేరుకున్నట్లు జ్ఞాపకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హాకీ సంఘం ఉపాధ్యాక్షుడు బి కుమార్, హాకీ శిక్షకుడు సురేందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు మన్యం యాదవ్, మహమ్మద్ వహీద్, తదితరులు పాల్గొన్నారు.పియువిశ్వవిద్యాలయం హాకీజట్టుకు ఎంపికైన క్రీడాకారులు: వి.నర్సిం హానాయక్,వి.పరమేష్ నాయక్,లీ.వెంకటేష్, తి.తేజా, అర్జున్, శి.రామ్‌లాల్, శంకర్, హర్షవర్ధన్, ఉమేష్, కృష్ణ, ప్రశాంత్,దిప్రవీణ్ కుమార్,నాగరాజు, లీ.శివకుమార్, అరుణ్ కుమార్, నాగరాజు, వి.రాకేష్, భరత్ కుమార్‌లు ఉన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

మక్తల్, నవంబరు16 ప్రభాతవార్త: మక్తల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అందరూ ఖచ్చితమైన సమయపాలన పాటించాలని, లేనిపక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మక్తల్ ఎంఈఓ అనిల్ గౌడ్ అన్నారు. మక్తల్ మండలంలోని చందాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను శనివారం ప్రార్థనా సమ యంలో ఆయన సందర్శించి విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే నిరుపేద విద్యార్థులకు ఏమాత్రం అన్యా యం జరగకుండా ఉపాధ్యాయులు సమయపాలనపాటించి, విద్యార్థులకు నాణ్యమైన బోధనను అందించాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలలకు పంపించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మహేశ్వరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన జిల్లా జడ్జి

అయిజ నవంబరు 16 ప్రభాతవార్త : సినీ డైరెక్టర్ ఎన్ శంకర్ పెళ్లిరోజును పురస్కరించుకొని పటణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యార్థులకు శనివారం జిల్లా జడ్జి ఘంటా కవితా దేవి విద్యార్థినిలకు పుస్తకాల అందజేశారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ బాలికలకు బాల్యవివాహాలు,విద్యపై పలుసూచనలు సలహాలు ఇచ్చారు.నేటి సమాజానికి ఆదర్శప్రాయులుగా పేదవారి చదువులకు కావలసిన ఆర్థిక సహాయాన్ని, కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శవంతంగా నిలిచారని సమాజంలో డబ్బుచాలామంది దగ్గర ఉంటుందని ఆ డబ్బులు ఆపదలో ఉన్నవారికి,పేదవారికి ఇచ్చే దాతృత్వం కొందరికే ఉంటుందని పుస్తకాల దాత చింతకుం ట విష్ణును కొనియాడారు.మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాం క్షించారు.నేటి సమాజానికి అనుగుణంగా లఘుచిత్రాలు తీస్తున్న షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్ శేషు (ఉరి)ల ఘుచిత్ర పోస్టర్‌ను బాలికల ఆధ్వర్యంలో బ్యానర్ రిలీజ్ చేస్తూ ,ఇలాంటి లఘుచిత్రాలను మరెన్నో తీయాలంటూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జర్జి రాజేందర్, చైల్డ్ వేల్ఫర్ కమిటీ సభ్యురాలు జయభారతి, బాలల సంహరక్షణ సభ్యులు రవి,కంచుపాడు మాజీ సర్పంచ్ శేషన్‌గౌడ్,ఎస్పోబసమ్మ,కస్తూర్బాబాలికలు,పివి నరసింహా, వెంకట్రాములు పాల్గొనడం జరిగింది.

జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కి జగత్‌పల్లి విద్యార్థినీ ఎంపిక

వనపర్తి ప్రతినిధి నవంబరు 16 ప్రభాతవార్త: పెద్దమందడి మండలం జగత్ పల్లి గ్రామానికి చెంది న విద్యార్థిని భువనేశ్వరి డిసెంబర్ నెలలో హర్యానా పంచకులలో జాతీయస్థాయి జరగబోయే సైన్స్ ఫెయిర్ కు శనివారం ఎన్నికయింది. గత మూడు నెలల కిందట దక్షిణ భారత దేశ సైన్స్ ఫెయిర్ ను విజయవాడలో నిర్వహించారు. జగత్ పల్లి గ్రామానికి చెందిన భువనేశ్వరి అదే గ్రామంలో ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఈ సైన్స్ ఫెయిర్ లో కాస్ట్ ఎయిర్ ప్యూరిఫైయర్ పై ప్రదర్శించి తన ప్రతిభను చాటడంతో జాతీయ స్థాయికి ఎన్నికయింది. 16 నుండి 21 వరకు జరిగే జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్ లో తన ప్రతిభను చాటాలని భువనేశ్వరిని గైడ్ టీచర్ వి జ్యోతిర్మయినిగ గ్రామస్తులు, ప్రధానోపాధ్యాయుడు కే శ్రీనివాసులు ఉపాధ్యాయ బృందం,అభినందించారు.అదేవిధంగా డిఈఓ గోవిందరాజులు, ఖగకలెక్టరు ఆదర్శ్ సురభి,డిఎస్ఓ శ్రీనివాసులు లు అభినందనలు తెలిపినట్లు భువనేశ్వరి గైడ్ టీచర్ జ్యోతిర్మయిని తెలిపారు.

కోనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, నవంబరు 16 ప్రభాతవార్త: రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన కోనుగోలు కేంద్రంలో తమ ధాన్యాన్ని విక్రయించాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి అన్నారు.కల్వకుర్తి మండలంలోని రఘుపతిపేట, జీడిపల్లి గ్రామాలలో ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోనుగోలుకేంద్రాలను శనివారం ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డు రకం ధాన్యాన్నికి 2300, 2320 క్వింటాలుకు అని, సన్న రకం ధాన్యాన్నికి రూ.2300 అదనంగా రూ.500 బోనస్ కలిపి రైతులకు గిట్టుబాటు ధరలు, నాణ్యమైన తుకాలు, ఐదు రోజులలో రైతలఖాతాల్లో డబ్బులుజమ చేయడం జరుగుతుంద న్నారు. రైతులు తేమ శాతం దొడ్డువి 17 శాతం మించి వద్ద అని, సన్నవి 14 శాతం మించి వద్ద అని, తాలు, చెత్త, మట్టి పెడ్డలులేకుండా ధాన్యం తెచ్చిలబ్ధిపొందాలని కోనుగోలు కేంద్రా

వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

ల్లో ధాన్యం విక్రయించాలని దళారులకు విక్రయించి నష్టపోవద్ద న్నారు.కేంద్రం వద్ద తేమ శాతం పరిశీలించారు. రైతలకు ఇబ్బం దులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్‌కుమార్, అశోక్‌రెడ్డి, విజయ్‌కుమార్ రెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి,జైపాల్‌రెడ్డి,అధికారులు ఎంపిడిఓ వెంకటరామలు, ఎఒ సురేష్, సిఈఓ వెంకట్ రెడ్డి ఆయా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

■ డిసిసిబి చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్‌రెడ్డి

లింగాల, నవంబరు 16 ప్రభాతవార్త: వరి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని డిసిసిబి చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి, అచ్చంపేట మార్కెట్ చైర్మన్ అంతటి రజిత మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఐకెపి, వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని వారు పేర్కొన్నారు. ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి మద్దతు ధర పొందాలన్నారు. దళారీలకు విక్రయించి మోసాలకు గురికావద్దని ఆయన తెలిపారు. వ్యవసాయ సహకార సంఘాల బలోపేతానికి తమ వంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో

సమావేశంలో మాట్లాడుతున్న డిసిసిబి చైర్మన్ మామిళ్ళ విష్ణువర్ధన్‌రెడ్డి

ఉమామహేశ్వర దేవస్థాన చైర్మన్ మాధవరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలధ్యక్షులు నాగేశ్వరరావు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపాల్ రెడ్డి, అచ్చంపేట మార్కెట్ డైరెక్టర్ ముక్తార్కు, కాంగ్రెస్ నాయకులు పూజారి వెంకటయ్య, ఇందిరమ్మ, విజయలక్ష్మి, సింగిల్ విండో డైరెక్టర్ లు,ఐకెపి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకోవాలి

- మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమాదేవి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, నవంబరు 16 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో చదివిన 2022-2023 పూర్వ విద్యార్థులు పేద విద్యార్థులకు సహాయం చేసి ఉదారత మనసు చాటుకున్నారు. శనివారం నాగర్‌కర్నూల్ వైద్య కళాశాల చదువుతున్న పేద విద్యార్థులకు పూర్వ విద్యార్థులు తమ వంతుగా పాఠ్యపుస్తకాలను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ రమాదేవి చేతుల మీదుగా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళా శాల ప్రిన్సిపల్ రమాదేవి మాట్లాడుతూ ప్రార్థించే పెదాల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని అన్నారు. మొదటి సంవత్స రంలోని (2024) ఐదుగురు పేద విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేయడం సంతోషమైన విషయమని అన్నారు. ఆర్థికంగా ఎదిగిన ప్రతి ఒక్క విద్యార్థి పేద విద్యార్థులకు తమకు తోచిన

పాఠ్య పుస్తకాలు అందజేస్తున్న దృశ్యం

సహాయ సహకారాలు అందించినప్పుడే వారు కూడా ఆర్థికంగా ఎదిగి పదిమందికి సహాయం చేసిన వాళ్ళు అవుతారని వర్షం వ్యక్తం చేశారు.పాఠ్య పుస్తకాలుఅందజేసిన పూర్వ విద్యార్థులను ప్రిన్సిపల్, ప్రొఫెసర్లు, ఇంజిలేటర్స్ తదితరులు అభినందించారు. ఈ కార్య క్రమంలో గుడ్ విల్ ఫౌండేషన్ ఉస్మానియా మెడికల్ కాలేజీ , డా. మహిత తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చట్టాలపై అవగాహన

నారాయణపేట టౌన్, నవంబరు16 ప్రభాతవార్త: నారాయణపేట జిల్లా కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా హరాస్మెంట్, పొక్సో యాక్ట్, సైబర్ క్రైమ్స్,గృహ హింస, షీ టీమ్స్, భరోసా సెంటర్, బాల్య వివాహాలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్, అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని తదితర అంశాలపై శనివారం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు విద్యార్థులకు వారి తల్లి తండ్రులకు అవగా హన కల్పించారు.ఈ సందర్భంగా షి టీమ్ పోలీసులు బాలరాజు మాట్లాడు తూ ముఖ్యంగా మహిళలపై చిన్నపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యా లను అరికట్టాలనే ఉద్దేశంతోనే ఈ అవగాహన కార్యక్ర మాలను ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. యుక్తవయసు లో ఉన్న పిల్లలు,అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగాఉండాలని, ఎవరైనా వేధిం పులకు గురి చేసిన, వేధిస్తున్న ఎవరైనా ఉంటే షి టీమ్, సంబంధిత పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు. విద్యార్థులు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైనా ఫేస్‌బుక్,వాట్సప్,ఇన్స్టాగ్రామ్ వంటి వాటివినియోగం లో చాలాజాగ్రత్తగా ఉండాలని ఫోటోలు, వీడియోలు పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు.సైబర్ నేరాలబారిన పడకుండా అందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైతే 1930కి సమాచా రం ఇవ్వాలని సూచించారు. నారా యణపేట జిల్లా పరిధిలో మహి ళల, విద్యార్థుల రక్షణ మరియుభద్రత కొరకు షీ టీమ్స్ పనిచేస్తు న్నాయని ఏలాంటి ఆపద సమయం లోనైనా షీ టీమ్ నంబర్ 8712670398కి ఫిర్యాదు చేయవచ్చు అని తెలిపారు. మంచిగా చదువుకొని భవిష్యత్తును బంగారంలా తీర్చిదిద్దుకునేలా జాగ్రత్తలు పాటించాలని కోరారు.ఆపదలో ఉన్నవారు టోల్ ఫ్రీ నంబర్స్ 1930,108,100,112లకు ఫోన్‌చేసిపోలీసు ఇతర శాఖల యంత్రాం గం యొక్క సేవలు పొందాలని కోరారు.ప్రతి ఒక్కరూ కూడా మహిళ లపై, చిన్న పిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను నిరోధించేందుకు బాధ్యతగా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో షిటీమ్ పోలీస్ సిబ్బంది,ఉపాధ్యాయులుచెన్నయ్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

కురుమూర్తి స్వామి సన్నిధిలో జిల్లా జడ్జి

చిన్న చింతకుంట, నవంబరు 16 ప్రభాతవార్త: పల్లె ప్రజల ఆరాధ్య దైవంగా కొలవబడుతూ, తిరుమల తిరుపతి వెంకటేశ్వరుడిగా పిలవ బడుతూ, భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్న శ్రీ కురు మూర్తి స్వామిబ్రహ్మోత్సవాలుఅత్యంత వైభవంగా కొనసాగుతు న్నాయి.శనివారం మహబూబ్‌నగర్ జిల్లా జుడిషినల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ నిహారిక, పాట్నా హైకోర్టుజడ్జి కుటుంబ సభ్యులు స్వామి వారిని దర్శించుకున్నారు.కొండపై గల ముఖద్వారం వద్దకు చేరుకో గానే ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి ప్రధానాలయంలో మూల విరాట్ శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు శ్రీకురుమూర్తి స్వామి చరిత్రను జిల్లా జడ్జికి వివరించారు.అనంతరం జిల్లా జడ్జి ని శాలువాతో సత్కరించారు.వీరి వెంట దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, ఆలయ ఈవో మదనేశ్వర్ రెడ్డి, ఎస్సైఆర్‌శేఖర్, మాజీ దేవస్థాన చైర్మన్ ప్రతాపరెడ్డి, పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు. భక్తులతో కిటకిట.. శ్రీ కురుమూర్తి స్వామి దేవాలయం కార్తీక శనివారం రోజున భక్తులతో కిటకిటలాడింది.కొండ దిగువనుంచి స్వామివారి ప్రధానాలయం వరకు క్యూలైన్లలో బారులు తీరి స్వామి వారిని దర్శించుకున్నారు.కొండ దిగువన వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తజనం స్వామివారికి దాసంగాలతో కొత్త మట్టి కుండలో పచ్చిపులుసు, పరమాన్నంతో నైవేద్యంసమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.యాత్రికులతో జాతర మైదానాలు కిక్కిరిసిపోయాయి.

శ్రీకురుమూర్తి స్వామి సన్నిధిలో జిల్లా జడ్జి నిహారిక

నిబంధనలు తుచ తప్పకుండా పాటించాలి

■ వనపర్తి అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి ప్రతినిధి నవంబరు 16 ప్రభాతవార్త: నవంబర్ 17, 18 తేదీల్లో నిర్వహించే గ్రూప్3 పరీక్షలను జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. శనివారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గ్రూప్3 పరీక్షల నిర్వ హణకుసంబంధించి ప్రత్యేక అధికారులు, రూట్ ఆఫీసర్లు, అన్ని పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీ సర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లతో సమావేశం నిర్వహించారు. అద నపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్3 పరీక్షను విజయ వంతంగా నిర్వహించేందుకు నిబంధనలు తుచ తప్ప కుం డా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఉదయ 8.30 నుండి 9.30 వరకు అనుమ తించాలని,9.30కు గేట్లు మూసివేయాలని ఆదేశించారు. మధ్యాహ్నం పరీక్షకు 1.30 నుండి 2.30 వరకు పరీక్ష కేంద్రంలోఅనుమతించి 2.30 గంటలకు గేట్లు మూసివే యాలని ఆదేశించారు.అన్ని పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు ఉండేలా చూడాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో సీసీ కెమెరాలుతప్పనిసరిగా ఉండాలనిఆదేశించారు. సంబ ంధిత అధికారుల సమక్షంలో ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరా ముందే ఓపెన్ చేయాలని చీఫ్ సూపరింటెండెంట్ లకు సూచించారు. పరీక్షాహాల్లోకి విద్యార్థి హాల్ టికెట్, పెన్ను, ఏదైనా గుర్తింపుకార్డు తప్ప మరే వస్తువులు పరీక్ష కేంద్రం లోకి అనుమతించరాదని ఆదేశించారు.ప్రతి అభ్యర్థికి బయోమెట్రిక్ హాజరు తప్పనిసరిగా తీసుకోవాలని, జీరాక్స్ సెంటర్లు మూసి ఉంచే విధంగా చూడాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేయాలని సూచించారు. వనపర్తి జిల్లాలో 8,312 మంది విద్యార్థులు గ్రూప్ 3 పరీక్షలు సజావుగా రాసేందుకు 31 పరీక్ష కేంద్రాలుఏర్పాటు చేయడంజరిగిందన్నారు. సమా వేశంలో గ్రూప్ 3 పరీక్ష ప్రాంతీయ సమన్వయకర్త రామ్ నరేష్‌యాదవ్, చీఫ్‌సూపర్డెంట్లు,రూట్‌ఆఫీసర్లు, డిపార్ట్మెం టల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

వనపర్తి క్రైమ్ నవంబరు 16 ప్రభాతవార్త: నెల 17, 18 తారీఖులలో తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) ఆధ్వర్యంలో జరుగునున్న గ్రూప్ 3 కేంద్రా ల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేసినట్లు జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. వనపర్తి టౌన్‌లో 20 పరీక్ష కేంద్రాలు, వనపర్తి రూరల్ లో 04 పరీక్ష కేంద్రాలు,కొత్తకోటలో 06పరీక్ష కేంద్రాలు